A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 127 ఆదివారం నవంబర్ 26- 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# గెలుపు గుర్రాలను సిద్ధం చేసిన జగన్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 25:

వచ్చే ఎన్నికలను సీఎం జగన్ కురుక్షేత్ర మహాసంగ్రామంగా భావిస్తున్నారు. ప్రతిపక్షాలు ఎవరెవరు కలిసినా..తాను ఒంటరిగానే పోటీకి దిగుతానని ప్రకటించారు. వై నాట్ 175 అంటూ నినదించారు. ప్రతీ ఇంటికి మంచి జరిగితేనే తనకు ఓటు వేయమని కోరుతున్నారు. రాష్ట్రంలోని కోటి 10 లక్షల కుటుంబాలకు చేసిన మేలు తనను గెలిపిస్తుందని విశ్వసిస్తున్నారు. ఇక, ఒకే సారి ఎంపీ..ఎమ్మెల్యే అభ్యర్దుల ఖరారు పైన ఫోకస్ చేసారు. గెలుపే ప్రామాణికంగా జగన్ మార్క్ ఎంపిక కొనసాగుతోంది.

గెలుపేప్రామాణికంగాముఖ్యమంత్రి జగన్ ఈ సారి బీసీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సుముచితంగా సీట్లు కేటాయిస్తూ మహిళలకు స్థానాలను పెంచనున్నారు. అదే సమయంలో సామాజిక - ప్రాంతీయ సమీకరణాలను పరిగణలోకి తీసుకుంటూ సర్వే నివేదికల ఆధారంగా గెలుపే ప్రామాణికంగా అభ్యర్దులను ఎంపిక చేస్తున్నారు. సీనియార్టీ..సిన్సియార్టీలతో పాటుగా గెలిచే వారికి మాత్రమే అవకాశం ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. ఇందులో భాగంగా కొందరు ఎంపీలను ఎమ్మెల్యేలుగా..కొందరు ఎమ్మెల్యేలను ఎంపీలుగా బరిలోకి దింపటం ఖాయంగా కనిపిస్తోంది. ఈ జాబితాలో మంత్రులు కూడా ఉన్నారు. గుంటూరు, విజయవాడ స్థానాల్లో లోక్ సభ అభ్యర్దుల విషయంలో సీఎం జగన్ భారీ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇక, నర్సరావు పేట నుంచి ఆళ్ల అయోధ్యరామిరెడ్డి పేరు వినిపిస్తోంది. ఒంగోలు నుంచి కరణం బలరాంను బరిలోకి దించాలనేది సీఎం జగన్ ఆలోచన అవసరమైన మార్పులు అనంతపురం నుంచి ఎంపీగా ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ఖాయంగా కనిపిస్తోంది. హిందూపురం నుంచి ఎమ్మెల్సీ ఇక్బాల్ నుంచి ఎంపీగా పోటీ చేయించే అంశం పైన కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది.హిందూపురం ఎమ్మెల్యేగా టీఎస్ దీపిక పేరు ఖాయమైంది. కర్నూలు ఎంపీగా టీడీపీ సీనియర్ నేత కుటుంబం వైసీపీలోకి వస్తుండటంతో..వారికి కేటాయిస్తారని తెలుస్తోంది. ఇదే సమయంలో బుట్టా రేణుక పేరు పరిశీలనలో ఉంది. నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి పేరు ఖాయమైంది. తిరుపతి, కడప, నంద్యాల, రాజంపేట, మచిలీపట్నం ఎంపీల స్థానాల్లో మార్పులు ఉండే అవకాశం లేదు. ఇక, శ్రీకాకుళం నుంచి మంత్రి ధర్మాన, స్పీకర్ తమ్మినేని పేర్లు పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. ఏలూరు ఎంపీ అభ్యర్ది మార్పు ఖాయమని చెబుతున్నారు. వైసీపీ నుంచి వచ్చే ఎన్నికల్లో బోళ్ల రాజీవ్ పేరు పరిశీలనలో ఉంది.నరసాపురం నుంచి అన్నీ అనుకూలిస్తే సినీ హరో దివంగత క్రిష్ణంరాజు సతీమణి శ్యామలను బరిలోకి దింపేలా ఇప్పటికే మిథున్ రెడ్డి సంప్రదింపులు చేసారని తెలుస్తోంది. శ్యామల ఆసక్తిగా లేకపోతే గోకరాజు రామరాజు పేరు పరిశీలిస్తున్నారు. రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ ను నిడుదవోలు ఎమ్మెల్యేగా దింపే అవకాశం ఉంది. రాజమండ్రి ఎంపీగా మంత్రి చెల్లుబోయిన వేణు పేరు వినిపిస్తోంది. ఇదే సమయంలో రాజమండ్రి ఎంపీగా మాజీ మంత్రి కురసాల



కన్నబాబు పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. వంగా గీత మరోసారి పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నారు. ఇదే సమయంలో చలమల శెట్టి సునీల్ రంగంలోకి దిగుతున్నారనే ప్రచారం జరుగుతోంది. విజయనగరం నుంచి మంత్రి బొత్సా ను బరిలోకి దింపటం పైన చర్చ సాగుతున్నట్లు సమాచారం. అయితే, బొత్స సతీమణికి ఇవ్వటం పైనా చర్చ జరుగుతోంది. అనకాపల్లి ఎంపీగా మాజీ ఎంపీ అవంతి శ్రీనివాస్ పేరు పరిశీలనలో ఉంది. దీంతో, సీఎం జగన్ కసరత్తు..అభ్యర్దుల ఖరారు పైన వైసీపీలో ఉత్కంఠ కొనసాగుతోంది.




# ప్రభుత్వ అధికారులకు సమయపాలన వర్తించదా..?

**-మండల కేంద్రంలో 11 గంటలు దాటిన కనిపించని అధికారులు.**


ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు నవంబర్ 25:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మండల స్థాయిలో గ్రామస్థాయిలో ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రతి ఉద్యోగి విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలు చేయాలని ఆదేశాలు ఉన్నాయి. కానీ మండలంలో మాత్రం ఆ ఆదేశాలు మండల గ్రామస్థాయి అధికారులు పాటించడం లేదు.మండల స్థాయిలో చాలామంది అధికారులు 11 గంటలు దాటిన చాలా కార్యాలయాల్లో కాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. మండల స్థాయిలోనే ఈ విధంగా ఉంటే గ్రామస్థాయిలో ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. పర్యవేక్షణ చేయవలసిన అధికారులే సమయపాలన పాటించకపోవడంతో గ్రామస్థాయిలో కూడా అంతే నిర్లక్ష్యం కనబడుతుంది. జిల్లా కేంద్రం 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న అధికారుల నిర్లక్ష్యం పట్ల చర్యలు తీసుకునే అధికారులు లేకపోవడంతో బండి ఆత్మకూరు మండలంలో ఇదే తంతు కొనసాగుతుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ అధికారి ఎప్పుడు వస్తాడో తెలియక ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. మండలంలోని కొన్ని కార్యాలయాల్లో మండల స్థాయి అధికారులు సెలవు పెట్టినప్పుడు కిందిస్థాయి అధికారులకు సెలవు మంజూరు చేయకూడదు.కానీ ఎవరి ఇష్టానుసారం వారు సెలవులు పెట్టుకోవడంతో కొన్ని కార్యాలయాల్లో కేవలం ఒకరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.మిగిలిన కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి.ఎవరైనా వివిధ సమస్యలపై వచ్చిన వారికి అధికారి లేకపోవడంతో నిరాశతో వెను తిరిగి వెళ్ళిపోతున్నారు.మండల స్థాయి అధికారుల సెలవుల్లో ఉన్నప్పుడు గ్రామస్థాయిలో అడిగేవారు లేక సాయంత్రం మూడు గంటలకే కొంతమంది సిబ్బంది ఇంటికి వెళ్లి పోతున్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ బండి ఆత్మకూరు మండలం పై దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కేసీఆర్ ప్రస్థానం కాంగ్రెస్ నుంచే ప్రారంభమైంది..

# ఆ పార్టీకి ప్రాణమిత్రుడు: నరేంద్రమోదీ

కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణమిత్రుడని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ నుంచి ప్రారంభమైందని, అలాగే గతంలో కాంగ్రెస్ – బీఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నాయని గుర్తు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ గెలిస్తే బీఆర్ఎస్‌కు జిరాక్స్ వంటిదేనని మోదీ ఎద్దేవా చేశారు. ఆ రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. దళితుడిని సీఎంగా చేస్తానని చెప్పిన కేసీఆర్ మాట తప్పారన్నారు. కానీ తాము బీసీని సీఎంగా చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. మాదిగ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ మద్దతుగా నిలిచిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి నిన్న అధికారులతో భేటీ అయ్యానని, వర్గీకరణ రోడ్డు మ్యాప్ తయారు చేయాలని వారికి సూచించినట్లు చెప్పారు. బీజేపీ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిందని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులకు కనీసం సమయానికి వేతనాలు కూడా ఇవ్వడం లేదన్నారు. బీఆర్ఎస్ తెలంగాణను అవినీతిలో నెంబర్ వన్‌గా నిలిపిందని ఎద్దేవా చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గిస్తామని, అప్పుడు ధరలు తగ్గుతాయన్నారు.



# పవన్ పై పేర్ని నాని మరోసారి ఘాటు విమర్శలు



జనసేన అధినేత పవన్ కల్యాణ్ మత్స్యకారులకు పంచిన డబ్బుల కంటే ఆయన వెళ్లి వచ్చిన విమానం ఖర్చులే ఎక్కువని వైసీపీ ఎమ్మెల్యే పేర్ని నాని విమర్శించారు. తన దగ్గర డబ్బులు లేవని పవన్ చెపుతుంటారని... కానీ ఆయన వద్ద చాలా డబ్బులు ఉన్నాయని అన్నారు. డబ్బులు లేని వ్యక్తి ప్రత్యేక విమానాల్లో ఎలా వస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ పై విమర్శలు గుప్పించడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. మత్స్యకారులకు జగన్ ఏమీ చేయలేదని అంటున్నారని... జగన్ సీఎం అయిన తర్వాతే 10 ఫిషింగ్ హార్బర్లు మంజూరయ్యాయని, వాటి పనులు జరుగుతున్నాయని చెప్పారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు, మీరు కలిసి ఒక్క ఫిషింగ్ హార్బర్ అయినా కట్టారా? అని పేర్ని నాని ప్రశ్నించారు. కాపులను పవన్ ఏనాడైనా మనుషులుగా చూశారా? అని అడిగారు. ఓట్ల కోసం చంద్రబాబు, పవన్ మాయ చేస్తున్నారని విమర్శించారు. బేగంపేటలో విమానాన్ని ఆపేయించారని పవన్ అంటున్నారని... విమానం ఆపితే ఎలా వచ్చారని ప్రశ్నించారు.

# ఏపిలో బీజేపీ గేమ్ ఛేంజర్ ..

## - టీడీపీకి షాక్, పవన్ లాక్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 25:

ఏపీలో ఎన్నికల రాజకీయం కొత్త మలుపులు తీసుకుంటోంది. తమకే అధికారం అనే ధీమాతో సీఎం జగన్ ఉన్నారు. ప్రభుత్వం పైన ఉన్న వ్యతిరేకత..తమ పొత్తు కలిసి వస్తుందని చంద్రబాబు – పవన్ ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటి వరకు ఈ రెండు పార్టీలతో బీజేపీ కలిసి వస్తుందనే నమ్మకంతో కనిపిస్తున్నారు. కానీ, బీజేపీ కొత్త అస్త్రాల ప్రయోగానికి సిద్దం అవుతోంది. తెలంగాణ తరహాలో ఏపీలోనూ సామాజిక అస్త్రాలను బయటకు తీస్తోంది. టీడీపీ– జనసేనను ఆత్మరక్షణలోకి నెడుతోంది.

ఏపీలో జగన్ ను ఓడించాలనేది చంద్రబాబు, పవన్ లక్ష్యం. అటు తెలంగాణలో బీజేపీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్న పవన్ కల్యాణ్..ఇటు ఏపీలో టీడీపీతో పొత్తులో ఉన్నారు. బీజేపీకి తెలంగాణలో అండగా నిలవటం ద్వారా..ఏపీలో బీజేపీ సహకారం తీసుకోవాలనేది పవన్ వ్యూహం. కానీ, ఏపీలో బీజేపీ వైఖరి ఏంటనేది స్పష్టత రావటం లేదు. పవన్ తో తమ పొత్తు ఉంటుందని చెబుతున్న బీజేపీ, టీడీపీతో విధానం ఏంటనేది క్లారిటీ ఇవ్వటం లేదు. ఈ సమయంలోనే తెలంగాణలో బీజేపీ పూర్తిగా సామాజిక సమీకరణాలే గెలుపుకు అస్త్రాలుగా మలచుకుంటోంది. ఇప్పుడు ఏపీలోనూ అదే తరహాలోనే కీలక నిర్ణయం ప్రకటించేందుకు సిద్దం అయినట్లు విశ్వసనీయ సమాచారం.

తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించింది. దీని పైన పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. పవన్ కల్యాణ్ సైతం బీజేపీ నిర్ణయానికి మద్దతు ప్రకటించారు. ఇక ఏపీలో బీజేపీ కాపు సీఎం నినాదంతో ఎన్నికల బరిలోకి దిగనున్నట్లు పార్టీ ముఖ్యుల సమాచారం. కాపు వర్గానికి సీఎం పదవి ప్రకటన ద్వారా పార్టీకి సామాజికంగా కలిసి వస్తుందనేది బీజేపీ నేతల విశ్లేషణ. కాపు వర్గం గతంలో ప్రజారాజ్యం, ఇప్పుడు జనసేనకు అండగా నిలుస్తూ నాడు చిరంజీవి, నేడు పవన్ కల్యాణ్ సీఎం కావాలని కోరుకుంటూ వస్తున్నారు. కానీ, పవన్ ఇప్పుడు టీడీపీకి మద్దతు ప్రకటించటం తో పాటుగా తనకు సీఎం పదవి ఇస్తే తీసుకుంటానని చెబుతున్నారు. కానీ, ఇది పవన్ అభిమానులకు..కాపు ముఖ్యులకు రుచించటం లేదు. ఇదే సమయంలో బీజేపీ వ్యూహం మార్చుతోంది. ఏపీలో టీడీపీతో పొత్తు కుదరాలంటే కాపు సీఎం నిర్ణయానికి మద్దతు ఇవ్వాల్సి ఉంటుందని పార్టీలో చర్చ సాగుతోంది.



కలిసొచ్చేదెవరికి:బీజేపీ ఒంటరిగా వెళ్లినా.. కూటమిగా వెళ్లినా నినాదం ఇదే ఉంటుందని పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. దీంతో, పవన్ ముందుగా ఈ నిర్ణయంతో ఇరకాటంలో పడే అవకాశం ఉంది. టీడీపీతో వెళ్తారా..ఈ నినాదం తో ముందుకొచ్చే బీజేపీతోనే ఉంటారా అనేది తేల్చుకోవాల్సి ఉంటుంది. ఇక, ఈ నిర్ణయానికి టీడీపీ మద్దతు ప్రకటిస్తే చంద్రబాబు సీఎం అయ్యేందుకు ప్రధాన అడ్డంకిగా మారుతోంది. బీజేపీ నిర్ణయానికి టీడీపీ మద్దతు ఇస్తుందా..అంత త్యాగానికి చంద్రబాబు సిద్దపడతారా అనేది సందేహమే. దీంతో చంద్రబాబు – పవన్ స్పందన మొత్తం ఏపీ ఎన్నికల ఫలితాలనే మలుపు తిప్పే అవకాశం ఉంది. బీజేపీ ఇదే నిర్ణయంతో ముందుకు రావటం ఖాయమని తెలుస్తుంటంతో..ఈ సమీకరణాలు..రాజకీయం ఎవరికి కలిసి వస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# చిన్న చెరువు టూరిస్ట్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 25:
నంద్యాల పట్టణంలోని చిన్న చెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్ ను పునరుద్ధరించడంతోపాటు అన్ని అధునాతన సదుపాయాలతో కూడిన పార్కును ప్రారంభించుకున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు.
శనివారం స్థానిక చిన్న చెరువు గట్టుపై పునరుద్ధరించిన టూరిస్ట్ రెస్టారెంట్, పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చేలా చిన్న చెరువు పార్కును ప్రారంభించే కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హబీబుల్లా, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ చిన్న చెరువు పార్కులో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి నంద్యాల పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చే రీతిలో తీర్చిదిద్దామన్నారు. గ్రీన్ కో ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణ పనులు ఆకర్షించే రీతిలో ఉన్నాయన్నారు. ఈ మధ్యకాలంలో టీవీలు, సెల్ఫోన్లకు అతుక్కుపోయే



జనాలకు ఇలాంటి పార్కులు ఆరోగ్యాన్ని ఇవ్వడంతో పాటు ఆహ్లాదాన్ని ఇస్తాయని మంత్రి పేర్కొన్నారు. చక్కటి లొకేషన్లో చిన్న చెరువు కట్టపై పార్కును అభివృద్ధి చేసి ఆకర్షించేరీతిలో అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. ఇందుకు కృషి చేసిన స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్ ను మంత్రి అభినందించారు. రాబోయే రోజుల్లో నంద్యాల జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందోన్నారు.
జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ చిన్న పార్కులో రెస్టారెంట్ బిల్డింగ్ పునర్నిర్మాణ పనులు, చిన్నపిల్లల ఆట వస్తువులకు సంబంధించిన పరికరాలు, అవుట్డోర్ జిమ్, ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్, చెరువు చుట్టూ ప్రమాద నివారణ నిమిత్తం ఏర్పాటు చేసే ఐరన్ రక్షణ ఫెన్సింగ్, ఫుడ్ కౌంటర్ తదితర పనులను చేపట్టి



ప్రజలందరూ ఆకర్షించే రీతిలో పూర్తి చేసామన్నారు. చెరువులో బోటింగ్ చేసేందుకు వీలుగా మోటార్ బోట్లు, ఫెడల్ బోట్ల నిర్వహణను ఏజెన్సీకి అప్పగించామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో కుటుంబంతో ఆహ్లాదకరంగా గడపాలంటే ఎలాంటి సౌకర్యాలు లేని తరుణంలో చిన్న పార్కు అభివృద్ధి కావడం ఆనందించాల్సిన విషయం అన్నారు. దాదాపు 60 లక్షల రూపాయలతో చిన్న పార్కును అభివృద్ధి చేసి అన్ని రకాల మౌలిక సదుపాయాలు సమకూర్చడం జరిగిందన్నారు. ముఖ్యంగా గ్రీన్ కో సిఎస్ నిధులతో పార్కును అభివృద్ధి చేయడంతో పాటు పిల్లలకు అవసరమయ్యే ఆట విభాగాలు, పరికరాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా పూజలు.

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్25:
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరికి శ్రీ సేవా సమితి కమిటీ, ఆలయ కమిటీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు భార్గవ్ ఆచార్యులు శేష వస్త్రంతో సత్కరించి, వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరి రామ లింగారెడ్డి, మండల అధ్యక్షుడు ఉల్లి మధు,గాజులపల్లె మహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం రద్దు.
## -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 25:
ఈనెల 27వ తేదీ నిర్వహించాల్సిన జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమం అనివార్య కారణాలవల్ల రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.




జిల్లా కేంద్రంలో మినహా అన్ని మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో యథాతథంగా "జగనన్నకు చెబుదాం – స్పందన" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విధులపట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఉర్దూ ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్ నిలిపివేత . -బిటిఎఫ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 25:
నంద్యాల జిల్లాలోని నంద్యాల, పాణ్యం మండలాల్లో ఉర్దూ టీచర్లు నిత్యం పాఠశాల విధులకు గైర్హాజరు అవుచు హాజరు పట్టిలలో సెలవులు వేసుకుంటూ వాటిపై వైట్నర్ వేస్తూ, వాటిపై సంతకాలు చేస్తూ, హాజరుపట్టిలో పేపర్ కట్ చేసి అతికిస్తూ, కొన్నింటిని మెడికల్ లీవులుగా చూపుతూ, మెడికల్ లీవులను సేవా పుస్తకంలో నమోదు చేయించకుండా మండల విద్యాశాఖాధికారులతో రహస్య ఒప్పందాలు చేసుకొని ప్రభుత్వ విద్యాశాఖను మోసం చేయడమే కాకుండా మరియు ఉర్దూ మీడియం పాఠశాలల్లో చదువుకుంటున్న పేద ముస్లీం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించకుండా వారి ఉజ్వల భవిషత్తుతో చెలగాటం ఆడుతున్నారని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ నంద్యాల మండలం, పోలూరు ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో మరియు పాణ్యం మండలం, కొట్టాల ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉర్దూ టీచర్లు విధులకు గైర్హాజరు అవుచు వాటిని సెలవులుగా చూపుతూ హాజరుపట్టిలు టాంపరింగ్ చేస్తుంటే, పర్యవేక్షణ చేయకుండా మండల విద్యాశాఖాధికారులు మరియు ఉర్దూ విభాగం అధికారులు నిద్రమత్తులో మరియు మాముళ్ళ వసూళ్ళ మత్తులో ఉన్నారని గుర్తించి, విధులపట్ల నిర్లక్ష్యంగా ఉన్న టీచర్ల వివరాలు సేకరించి ఉర్దూ మీడియం పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిచాలనే సదుద్దేశ్యంతో తప్పులు చేస్తున్న ఉర్దూ టీచర్లపై 21.01.2021న బహుజన




టీచర్ ఫెడరేషన్ పిర్యాదు చేసిందని తెలిపారు.
విచారణ చేపట్టి, వాస్తవాలు గుర్తించిన విద్యాశాఖ అధికారులు ఉర్దూ టీచర్ మునాఫ్ మరియు షబానా పర్వీన్ లకు ఇంక్రిమెంట్ నిలిపివేసినట్లు తెలిపారు.
అదే రకమైన తప్పులు చేసిన ఉర్దూ టీచర్లు షాబుద్దిన్, అన్సారి లపై నేటికి చర్యలు తీసుకోకుండా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. తక్షణమే వారిపై కూడా తగు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖాధికారులకు విజ్ఞప్తి చేశారు.
అంతేకాకుండా తూతూ మంత్రపు పర్యవేక్షణ, ఉర్దూ స్కూల్లను, ఆ స్కూల్ రికార్డులను పరిశీలించని పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్యం వల్లే టీచర్లు వక్రమార్గాలను ఎంచుకుంటున్నారని, ఉర్దూ మీడియం పాఠశాలల్లో చదివే ముస్లీం విద్యార్థులకు ఉర్దూ భోధించే ముస్లీం టీచర్లు విధులకు గైర్హాజరు అవుచు మోసాలు చేయడం చాలా భాధాకరం. ఇది మీకు తగునా అంటూ ప్రశ్నించారు.
బహుజన టీచర్స్ ఫెడరేషన్ కోరేది ఏమిటంటే %– –% ప్రభుత్వం నుండి జీతాలు తీసుకునే ప్రతి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేవారిగా ఉండాలని, స్వప్రయోజనాల కొరకు వక్రమార్గాలను ఎంచుకొని విధులకు గైర్హాజరు అవుచు పేద విద్యార్థులకు అన్యాయం చేయవద్దని మరియు విద్యాశాఖాధికారులు కూడా నిత్యం పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వం నుండి తీసుకునే జీతానికి అనుగుణంగా పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# విజయవాడలో ఈనెల 27 28 తేదీల్లో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 25:
రైతు, కార్మిక వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రైతు సంఘాల సమన్వయ సమితి, కేంద్ర కార్మిక సంఘాల వేదిక ఆధ్వర్యంలో 27 28 తేదీలలో విజయవాడలో జరిగే మహా "ధర్నా "కార్యక్రమానికి చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అనేక మోసపూరిత మాటలు చెప్పి నరేంద్ర మోడీ అదికారం లోకి వచ్చిన తర్వాత స్వాతంత్రానికి పూర్వమే కార్మికులు పోరాటాలతో,ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను పెట్టి కార్మిక హక్కులను కాల రాసింది.నేడు కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకోవడానికి వందమంది ఉంటేనే కార్మికులకు సంఘం రిజిస్ట్రేషన్ ఇస్తామని నిబంధనలు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మోడీ ప్రభుత్వం దేశంలో ప్రైవేటీకరణ



విధానాలను సాగిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కంపెనీలకు అప్పగించి బడా పెట్టు బడుదారులకు ఊడిగం చేస్తూంది. ప్రతి ఏటా 2కోట్ల మందిక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టింది . దేశ కార్మిక వర్గాన్ని, ప్రశ్నించే గొంతుకలను తప్పుడు కేసులుపెట్టి దేశ ద్రోహుల పేరుతో కేసులు పెట్టి నిర్బంధిస్తూ భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తోంది. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు అప్పగించడానికి మూడు నల్ల చట్టాలను తీసుకొని వచ్చి రైతాంగానికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా అమలు చేయడానికి చేయడానికి సిద్ధమవగా ఢిల్లీలో రైతు సంఘాల ఐక్య సుదీర్ఘ ఉద్యమాల ద్వారా చట్టాలను సంహరించుకునేంతవరకు పోరాటం చేసి వందలాది మంది రైతులు ఆ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన తిప్పి కొట్టడం ద్వారా రైతంగం విజయం సాధించింది.రైతుల భూములు, పంటలను తిరిగి కార్పొరేట్ ల దోపిడీకి అప్పగించేందుకు దొడ్డి దారిలో చట్టాలను తీసుకొని రావాలని ప్రయత్నిస్తోంది.నరేంద్ర మోడీ పరిపాలనలో కార్మిక వర్గం, తాంగం, రైతా%శీ%గానికి సహాయం గా వున్న గ్రామీణ చేతి వృత్తి దారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక వి దానాలకు నిరసన గా దేశ వ్యాప్తంగా జరిగే అందోళనలో భాగంగా విజయవాడ జరిగే రెండు పాటు జరిగే మహా ధర్నాను జయప్రదం చేసి కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకునే0తవరకు పోరాటాలను కొనసాగించాని జరిగే పోరాటంలో చేతి వృత్తి దారులు పాల్గొంటారని చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామాంజనేయులు ఒక ప్రకటన లో తెలియ జేశారు

# బంజారాలను అవమానిస్తే బుద్ధి చెబుతాం
## -శ్రీనివాస్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు

(జహీరాబాద్: బంజారాల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ చిత్రపటం తీసుకునేందుకు నిరాకరించిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి బంజారాలు బుద్ధి చెప్పడం ఖాయమని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు హెచ్చరించారు. జహీరాబాద్ పట్టణంలో బంజారా సంఘాల ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికలవేళ రాజకీయ నాయకుడిగా అందరి ఓట్లు అడిగే హక్కు ఉన్నప్పటికీ పిసిసి అధ్యక్షుడు మాత్రం ఇటు బంజారాలను అటు ముస్లిం మైనార్టీలను నిర్లక్ష్యం చేస్తూ అవమానకరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు నిదర్శనమే ఇటీవల నారాయణఖేడ్ పర్యటనకు వచ్చి ఖేడ్ నాయకులు బహుకరించిన సేవాలాల్ చిత్రపటం తీసుకోకపోవడమే ఉదాహరణగా వివరించారు. కోస్గి కొడంగల్ ప్రాంతంలోనూ ముస్లింలు ప్రేమతో టోపీ ధరింపజేస్తే నిర్లక్ష్యంగా తీసిపారేసారని గుర్తు చేశారు. బంజారాలు, మైనార్టీలు అంటే చిన్న చూపుగా చూస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఈనెల 30న బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. బేషరతుగా రెండు వర్గాలకు రేవంత్ క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో



తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బంజారా జహీరాబాద్ సొసైటీ చైర్మన్ మోతిరామ్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసు నాయక్, నాయకులు రఘునాథ్, చందర్ చవాన్, మధు, మహేష్, దుర్యోధన్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆంథోనీ హై స్కూల్‌లో ఘనంగా యస్.ఎల్.కాన్ఫరెన్స్

సంగారెడ్డి ( ొ నవంబర్ 25.
సదాశివపేట సెయింట్ ఆంథోనీ హై స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా డా.శ్రీనివాస్ పంచాల్,డా.భువనేశ్వరి లు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సబిత ఆధ్వర్యంలో హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో తరగతి గదులందు నేర్చుకుంటున్న పలు రంగాలయందు గల విజ్ఞానాన్ని ప్రత్యక్ష రూపంలో ప్రయోగాత్మకంగా ప్రదర్శించి పలువురిని ఆలోచింపజేశారు.కార్యక్రమంలో ముందుగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలో చిన్ని కృష్ణుని గోపికలు స్తుతిస్తూ కూచిపూడి నృత్యాన్ని మేకల సహస్ర రెడ్డి, నైత్రి,మను ప్రతిజ్ఞ లు ప్రదర్శించారు. కాగా ఈ యస్. ఎల్.సి ని ఇతర విద్యాసంస్థల విద్యార్థులు కూడా సందర్శించారు

# ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోండి.

**-రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించండి.**

**-తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడండి.**

**-రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 25:
జలాశయాల్లో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రస్తుతం వేసుకున్న పంటలతో పాటు రబీ పంటలకు కూడా నీటిని అందించాలని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సంబంధిత జల వనరుల శాఖ ఇంజనీరింగ్, వ్యవసాయ అధికారులను ఆదేశించారు.
శనివారం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధ్యక్షతన జిల్లా సాగునీటి మరియు వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హాబీబుల్లా, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ రఘు వీర రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవి చంద్ర కిషోర్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్ రెడ్డి, నంద్యాల వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, కర్నూలు వ్యవసాయ మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, వైఎస్సార్ కడప జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ ప్రసాద్ రెడ్డి,ఎపిఎస్పిడిసిఎల్ డైరక్టర్ శశికళ రెడ్డి,జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఇతర అధికారులు జిల్లాధికారులు,తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ శ్రీశైలం, ఇతర జలాశయాల్లో వున్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని రైతులు వేసుకున్న పంటలను కాపాడుకోవాలన్నారు. రైతులు వరి వేయకుండా సంబంధిత రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఆరుతడి పంటలు వేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని ఇరిగేషన్, వ్యవసాయ అధికారులను మంత్రి అదేశించారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ కింద వున్న రిజర్వాయర్లు, వాటి లభ్యత వివరాలను ఇరిగేషన్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. శ్రీశైల జలాశయంలో ప్రస్తుతం 839 అడుగులు వున్నాయని... 835 అడుగుల వరకు నీటిని డ్రా చేయవచ్చన్నారు. %ఎచీూా% ద్వారా నీరు వాడుకోవాడికి కచ్చితమైన ప్రణాళిక సిద్ధ చేసుకొని దాని ప్రకారం నీళ్ళు వాడుకోవాలని ఎస్ ఈని మంత్రి ఆదేశించారు. జీడిపి కింద యాభై వేల ఆయకట్టు వుందని, అలాగే తాగునీటికీ కూడా ఇబ్బంది లేకుండా ప్రణాళిక తయారు చేసుకోవలన్నారు. సాగునీటి కాలువలకు నీళ్లు ఇచ్చే యధార్థ స్థితిని రైతులకు వివరించి సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. సచివాలయ పరిధిలోని వ్యవసాయ బోర్డుల ద్వారా ప్రత్యేక డ్రైవ్ పెట్టి రైతులకు తెలియజేయాలన్నారు.
జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ నీటి వనరుల లభ్యతను బట్టి సాగునీటి కాలువలకు కాలుక్యులేషన్ ప్రకారం నీటిని విడుదల చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల పరిధిలోని వ్యవసాయ అధికారుల ద్వారా రెండు రోజుల్లో గ్రామ గ్రామాన దండోరా వేయించి రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకునేలా చర్యలు తీసుకోవాలని, అలాగే నకిలీ విత్తన కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు.
ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ అవుకు రిజర్వాయర్ కు రెండు టీఎంసీల నీటిని విడుదల చేయాలని సూచించారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాలను ప్రత్యామ్నాయ పంటలుగా వేసుకునేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను సూచించారు. ఆళ్లగడ్డ, నంద్యాల ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ,కేసీ కెనాల్ కింద ఇప్పుడు కూడా రైతులు నాట్లు వేసుకుంటున్నారని ఈ నెల 27 వరకు నీళ్ళు ఇవ్వాలని కోరారు... కేసీ కెనాల్ కు వారబంధీ పద్ధతిన నీటిని సరఫరా చేసి రైతులు వేసిన పంటలను కాపాడాలని కోరారు.
ఈ సమావేశంలో అన్ని ప్రాజెక్టుల ఇంజనీర్లు, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న సిఎం జిల్లా పర్యటన విజయవంతం చేయండి.

**-ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ ల సమీక్ష. -పలు సూచనలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 25:
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 30 వ తేదీ అవుకు టన్నెల్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సియం పర్యటన ఏర్పాట్లపై ఎస్పి కె.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, అన్ని శాఖల జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవుకు పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులకు అప్పగించిన పనులు పక్కాగా పూర్తి చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతాయుతంగా చేపట్టి ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి అవుకు టన్నెల్ వరకు 600 మీటర్ల రోడ్డును గుంతలమయం లేకుండా చదును చేసి చక్కగా తీర్చిదిద్దాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీఎస్పిడిసిఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, మీటింగ్ సమీపాల్లో ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రదేశాల్లో త్రాగునీటి వసతి, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని పబ్లిక్ హెల్త్,ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గైరు హాజరైన బడి ఈడు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సమూన్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 25:
జిల్లాలోని అన్ని మండలాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యలో బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) సర్వే 100 శాతం పూర్తయిందని... ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో మీద మరో పార్టీ టీమ్ ద్వారా వెరిఫికేషన్ జరగనున్న నేపథ్యంలో పాఠశాలలకు గైర్హాజరవుతున్న పిల్లలను తిరిగి పాఠశాలలకు పంపాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సమూన్ సంబంధిత విద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విద్యార్థుల గైర్హాజరు, తాత్కాలికంగా వలస వెళ్లిన విద్యార్థుల వెరిఫికేషన్ పై ఎంపీడీవోలు, ఎంఈవోలు, మండల విద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలో 6 నుండి 18 సంవత్సరాలలోపు బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) వంద శాతం పూర్తయినప్పటికీ గత 15 రోజుల నుండి దాదాపు17,900 మంది పిల్లలు పాఠశాలలకు రావడంలేదని సర్వేలో వెల్లడైన నేపథ్యంలో సంబంధిత మండల పరిధిలోని ఎంఈఓలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను ప్రోత్సహించి పిల్లలను పాఠశాలలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే తాత్కాలికంగా వలస వెళ్లిన కుటుంబాలు, గత సర్వేలో మిస్సయిన కుటుంబాలలోని పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించే గురుతర బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గైరు హాజరైన పిల్లల వివరాలు సంబంధిత పాఠశాలల నుండి సేకరించి ఆమేరకు ఇంటింటి పరిశీలన నిర్వహించేయాలన్నారు.
జిల్లాలో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే పక్కాగా నిర్వహించినట్లు రాష్ట్ర ప్రభుత్వం నుండి అభినందనలు అందాయని... ఈ నేపథ్యంలో కేంద్రం నుండి వచ్చే థర్డ్ పార్టీ పరిశీలనలో పిల్లలు గైరు హాజరైతే నిర్వహించిన సర్వే అభాసుపాలయ్యే అవకాశం ఉందని ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఈఓలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత వాలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమగ్ర పరిశీలన జరిపించి గైరు హాజరైన పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. థర్డ్ పార్టీ నిర్వహించిన సర్వేలో తేడాలు వస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి పిల్లలు బడి మానేయకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సూపర్ చెక్ మెకానిజం ద్వారా ప్రతిరోజు ఎంతమంది పిల్లలు చేర్పించే విషయంపై ఆరాతీసి రోజువారి నివేదికలను సమర్పించాలని డిఈఓ సుధాకర్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత ఎంఈఓ లు పాఠశాలలను తనిఖీ చేసి గైరు హాజరైన విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లకు ఇచ్చి పరిశీలించాలన్నారు. డిఇఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రమశిక్షణతో సామాజిక భాగస్వాములు కావాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 25:
పట్టణంలోని శ్రీ రామకృష్ణ పీజీ మరియు డిగ్రీ కళాశాలలో 76వ ఎన్సిసి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.
రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకోవాలని అన్నారు. లక్ష్యం గొప్పగా ఉండాలి దానికోసం కృషి చేయాలి. చక్కటి ప్రణాళికతో కృషితో ముందుకు వెళ్లాలి. సెల్ఫ్ డిసిప్లేన్ ఉండాలని బాగా చదువుకొని పైకి రావాలని ఆకాంక్షించారు. ఎన్సిసి విద్యార్థులకు మంచి క్రమశిక్షణను నేర్పిస్తుంది. అంతేగాక మంచి నడవడికను దేహదారుధ్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని దేశభక్తి భావజాలాన్ని కలిగిస్తాయని అన్నారు. కళాశాల విద్యార్థులకు ఎన్సిసి గొప్ప అవకాశం అని సైనిక శిక్షణతో కూడిన పాఠ్యాంశాలు సామాజిక అవగాహన కలిగిస్తాయని అన్నారు.వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆనంద కుమార్ మాట్లాడుతూ తాను చదువుకున్న రోజులలో ఎన్సిసి లో ఉన్నానని ఎన్సిసి లో మంచి క్రమశిక్షణ నేర్చుకున్నాను అని, స్థితప్రజ్ఞత ఉండాలి అని, ఇండివిజువల్ డిస్ప్లిన్ సోషల్ డిసిప్లేన్ రెండు ఉండాలని, విద్యార్థులు చెడు సహవాసాలు, చెడు వ్యసనాలు చాలా తేలికగా అలవర్చుకుంటారని తర్వాత వాటి వలన సభ్య సమాజంలో తలదించుకునే పరిస్థితులు తెచ్చుకుంటున్నారని ఇది మంచి పరిణామాలు కాదని అన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియా వలన అనేక దుష్పరిణామాలు ఎదుర్కొంటున్నారని అందువలన క్రమశిక్షణతో కూడిన ఎన్సిసి వంటి అంశాలలో ప్రవేశం కల్పించడం వలన వారిలో బాధ్యత పెరుగుతుందని అన్నారు. ఈరోజు అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం అని, అంతర్జాతీయ శాఖాహార దినోత్సవం అని గుర్తు చేశారు. అమ్మాయిలు ఎన్సిసి వంటి అంశాలలో ప్రావీణ్యము పొంది క్రమశిక్షణతో ఆత్మవిశ్వాసముతో ముందుకు వెళ్ళినప్పుడు స్త్రీలపై హింస జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని. మహిళలు వారి పట్ల జరిగే హింసను వ్యతిరేకించాలని అందుకు మహిళలు ఉన్నత విద్యలో రాణించి వాళ్ళకాలపై వారి నిలబడాలి అని అన్నారు. మహిళా సాధికారిక లక్ష్యాలలో మహిళలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఎన్సిసి ట్రైనింగ్ కేడెట్స్ కు ఎన్నో అద్భుతమైన విజయాలను సాధించే అవకాశం కల్పిస్తుందని.విద్య ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని. అందువలన తమ కళాశాలలోని ఎన్సిసి విద్యార్థులందరూ కష్టపడి చదివి బి సర్టిఫికెట్ సి సర్టిఫికెట్ పాస్ అవ్వాలని దానికోసం కష్టపడాలని ఈ సందర్భంగా శుభాభివందనాలు తెలియజేశారు.నంద్యాల హెచ్ డి ఎఫ్సి బ్యాంక్ వారి సహకారంతో తమ కళాశాలలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. రక్తదానం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కళాశాల ఎన్సిసి క్యాడేట్స్ మరియు విద్యార్థులను అభినందించారు. పి జి కళాశాల డైరెక్టర్ శ్రీ హేమంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు నంద్యాల పట్టణంలో హాస్పిటల్స్ నందు అత్యవసరమైన రోగుల కేసులలో తమ కళాశాలను అభ్యర్థించినప్పుడు వెంటనే విద్యార్థులను పంపించి రక్తదానము కల్పిస్తామని అన్నారు. సందర్భంగా ఎన్సిసి డే జరుపుకుంటున్న కెడెట్స్ అందరిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ ఎన్సిసి వలన క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ వరలక్ష్మి వారి సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానము సేకరించారు.తమ కళాశాలలో 160 మంది గర్ల్స్ కి 52 మంది బాయ్స్ కు పర్మిషన్ ఉందని కాబట్టి తమ కళాశాల చేరిన విద్యార్థులు ఎన్సిసి లో చేరి క్రమశిక్షణతో సామాజికహిత కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ వారి కుటుంబాలకు సమాజానికి దేశానికి గౌరవాన్ని చేకూర్చాలని గొప్ప వ్యక్తిత్వంతో ఎదగాలని కళాశాలలో ఉన్న స్పోర్ట్స్ గేమ్స్ సదుపాయాలు ఇండోర్ స్టేడియం స్పోర్ట్స్ గ్రౌండ్ వంటి ఎన్నో సదుపాయాలు ఉన్నాయని విద్యార్థులు మూడు సంవత్సరాల కళాశాల దశలో వీటిని ఉపయోగించుకొని అభివృద్ధిలోకి రావాలని ఉన్నత స్థానానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులు ఎన్సిసి రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఎన్సిసి బాయ్స్, ఎస్పీవై రెడ్డి మహిళా కళాశాల ఎన్సిసి గర్ల్స్ ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం ఇచ్చారు. 36 మంది రక్తదానం చేశారు.అనేక అంశాలలో క్రమశిక్షణ కలిగిన ఎన్సిసి కేడెట్స్ కు మెమెంటోలు మెడల్స్ బహుకరించారు.కార్యక్రమంలో ఎన్సిసి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ముఖ్య అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ వరలక్ష్మి వారి సిబ్బంది, హెచ్డిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ హరిబాబు డిప్యూటీ మేనేజర్ లు విష్ణువర్ధన్ హుస్సేన్ భాష, కళాశాల ఆఫీసర్లు కెప్టెన్ లలితా సరస్వతి, లెఫ్టినెంట్ కమల్ ఖాన్, రూట్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

## దళితుడి పై దాష్టీకానికి పాల్పడిన అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

**-కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**



(సంగారెడ్డి
గుజరాత్ రాష్ట్రం మోర్బీ లో నీలేశ్ దల్సనియా అనే దళితడిపై విభూతి పటేల్ అమె సోదరులు పని చేసినదానికి జీతం అడిగినందుకు తీవ్రంగా కొట్టి నోట్లో బలవంతంగా చెప్పులు కుక్కి క్షమాపణ కోరిన అమానవీయ ఘటన పట్ల కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) తీవ్రంగా ఖండిస్తుంది అని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు.శనివారం సంగారెడ్డి లో జరిగిన కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో అతిమేల మానిక్ మాట్లాడుతూ బిజెపి పాలిత గుజరాత్ రాష్ట్రంలో దళితులకు రక్షణ లేదని అన్నారు డబుల్ ఇంజన్ సర్కార్ అంటే దళితుల నోట్లో చెప్పులు కుక్కడమేనా ప్రశ్నించారు చేసిన పనికి 16 రోజుల జీతం ఇవ్వాలని యజమానురాలు ఇంటికి వెళ్లి అడిగితే యజమానురాలు ఆమె సోదరులు అనుచరులతో తీవ్రంగా కొట్టి నోట్లో చెప్పులు కుక్కి క్షమాపణలు కోరడమంటే సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు సాటి మనిషిని మనిషిగా చూడలేని పరిస్థితి నేటికీ కొనసాగుతూనే ఉందని అన్నారు. జీతం అడగడానికి యాజమాన్యురాలు ఇంటికి పోతే డబ్బులు గుంజుకోవడానికి వచ్చాడని తిరిగి కేసు పెట్టడం దారుణమని అన్నారు దళితుడిపై దాడి పాల్పడిన అగ్రకుల పెత్తందారులను వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ డిమాండ్ చేశారు..ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు శ్రీనివాస్ హరీష్ నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ప్రెస్ క్లబ్‌కు

# నీటి సరఫరా కట్..!

**-వాష్ రూంకు ఎసి నుండి వచ్చి నీళ్ళే గతి అని వాపోతున్న విలేకరులు.**

**-పాతబకాయిలు చెల్లించాలి. -నీటి చోరీ జరిగినందుకు బంద్ చేశామంటున్నా అధికారులు.**

**-ఏంటీ...! ప్రెస్ క్లబ్ కే నీటి సరఫరా బందా? -ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులుఅధికారులు**

ఆంధ్ర ప్రగతి విజయవాడ నవంబర్ 25: ప్రజా సమస్యలపై వెలుగెత్తి చాటి వాటి పరిష్కారానికి చొరవ చూపాల్సిన జర్నలిస్టులు కొందరు యూనియన్ ముసుగులో ఏకంగా నీటి చౌర్యానికి పాల్పడ్డారానే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఓ జర్నలిస్టు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు 2005 లో ముసి వేసిన నీటి కుళాయిని అనధికారికంగా మళ్లీ వినియోగిస్తున్నారు అనేది తేలిపోయింది. దీనిపై కన్నెర్ర జేసిన వి.ఎం.సీ. అధికారులు ఎట్టకేలకు బెజవాడ ప్రెస్ క్లబ్ కు నీటి సరఫరాను కట్ చేశారు. దీంతో ప్రెస్ క్లబ్ లో నీటి కోసం అవస్థలు పడుతున్నారని సమాచారం. ఇదిలా ఉంటే ఈ వ్యవహారం అంతా నగరంలో దావానంలా వ్యాపించింది. ఈ విషయమై ఇప్పుడు నగరంలో హాట్ టాఫిక్ గా మారింది. ఏంటీ అందరికి చెప్పే జర్నలిస్టులే ఇలా చేశారా? అంటూ పలువురు పెదవి విరుస్తున్నారు. మరికొందరు "ప్రెస్ క్లబ్" కు ఏకంగా నీటి సరఫరా నిలిపివేశారా..? అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాత్రికేయవ్యవస్థలో ఈ వివాదం ఇంత ముదరటానికి కారణం ఏంటి..? అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. కేవలం కొందరి కబంద హస్తాలలో నలగకుండా విజయవాడ లో ఎడిటర్,సబ్ - ఎడిటర్ దగ్గర ను%శీ%డి కంటిబ్యూటర్ వరకు ఉన్న 1500 పైగా జర్నలిస్టులందరికి సభ్యత్వాలు కల్పించాలని, అందరి ప్రెస్ క్లబ్ మార్చాలంటూ గత కొన్ని రోజులుగా తీవ్ర ఆందోళన జరుగుతుంది. మంత్రులు, ఎమ్మెల్యేలే కాక, జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్ కూడా ఈ ప్రెస్ క్లబ్ వ్యవహారంపై మల్లగుల్లాలు పడుతున్నారు. ఇప్పటికే అధికారులు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. అప్పటి ముఖ్యమంత్రి చే 1971 "ప్రెస్ క్లబ్, విజయవాడ" గా శంకుస్థాపన అనే శిలాఫలకంపై ఉంది. ఆ సమయం లో "మాదే అని చెప్పుకొంటున్న యూనియన్ ఇప్పటికి యూనియన్ నాయకులు సరైన డాక్యుమెంట్ తో కూడిన ఆధారాలు అధికారులకు నేటికి చూపించలేదు అనే వార్తలు వస్తున్నాయి.సబ్ కలెక్టర్ మరియు విచారణాధికారి కి ఆ యూనియన్ సరి అయ్యిన చూపించకపోవడంపై ఓ నిర్ణయం తీసుకోవడానికి అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల విశాఖపట్టణంతో సహా రాష్ట్ర వ్యాప్తంగా ప్రెస్ క్లబ్ లు ఏ విధంగా నడుస్తున్నాయో అదే విధంగా పారదర్శకంగా నగరంలోని ప్రెస్ క్లబ్ మార్చాల్సిన అవసరం ఉందని పలువురు అధికారులు మొరపెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో గత మూడు రోజుల క్రితం నీటి సరఫరా బంద్ కావడం "ప్రెస్ క్లబ్" నిర్వాహకుల్లో ఆందోళన మొదలైంది. ఈ సమస్యను ఏం చేద్దాం అనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే జేఏసీ నేతలంతా 2005 నాటికే యాభై ఏడువేలు రూపాయలు పై చిలుకు చెల్లించాలని,ఆ తరువాత ను%శీ%చి ప్రెస్ క్లబ్ నిర్వాహకులు అక్రమ కలెక్షన్ తో నీటి చౌర్యం చేసినట్లు గుర్తించమని అధికారులు "స్పందన" లో పిర్యాదు చేసిన జర్నలిస్టు కు వివరణ పత్రం ఇచ్చారు. ఆ జర్నలిస్టు తో జె. ఏ. సి. నేతలు ఇప్పుడు మున్సిపల్ అధికారులు గుర్తించిన అక్రమ కలెక్షన్ కు అపరాధ సొమ్ము బిల్లు ను వసూళు చేయాలని అధికారుల దృష్టికి తీసుకుకెళ్లినట్లు సమాచారం.. అధికారులు సైతం ఫైన్ తో సహా వసూళ్లు చేస్తామని ఇప్పటికే నోటిసులు కూడా ఇచ్చామని పేర్కొంటున్నారు. రాజధాని ప్రాంతంలో ఉన్న ఈ ప్రెస్ క్లబ్ లో ఇంత వివాదం జరుగుతుంటే దీనిని పరిష్కరించే నాధుడే లేదా... అంటూ సామాన్య పాత్రికేయ మిత్రులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది విజయవాడలో ఉన్న జర్నలిస్టులందరి కాదు... మాదే అంటున్న యూనియన్ నాయకుల మొండి పట్టుదలతో "ప్రెస్ క్లబ్లీ వివాదం ఎక్కడికి దారి తీస్తుందో అని పలువురు ప్రముఖులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



ఇప్పటికైన సావదానంగా సమస్యను పరిష్కరించుకోకుండా యూనియన్ నేతలు మక్కు పట్టుదల కు పోతున్న వైనం జర్నలిస్టులలో ఆశ్చర్యం వ్యక్తం అవుతోంది.ప్రభుత్వ స్థలం,ప్రభుత్వ నిధులు, అలనాడే ఉమ్మడి కృష్ణ జిల్లా వ్యాప్తంగా విలేకరులు వసూలు చేసిన నిధులతో నిర్మి%శీ%చిన ప్రెస్ క్లబ్ పై యూనియన్ పెత్తనం ఏమిటన్నది మిలియన్ డాలర్ సమస్య గా నగరంలో చర్చ జరుగుతోంది.ప్రెస్ క్లబ్ కాదు.. యూనియన్ ఆఫీసు అంటూ.. ప్రెస్ క్లబ్ జి.ఓ. అడ్డం పెట్టుకుని మున్సిపల్ ప్రాపర్టీ టాక్స్ లబ్ది పొంది,రూపాయి వాటర్ టాక్స్ కట్టకుండా ప్రెస్ క్లబ్ నిర్వహుకులు ప్రభుత్వ సంస్థల ఆదేశాలు ఏ విషయంలో పరిగణనలోకి తీసుకోలేదని నగర జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు .విజయవాడ జర్నలిస్టుల సంక్షేమం కు ప్రెస్ క్లబ్ కు వచ్చే లక్షలాది రూపాయల ఆదాయం లో ఒక రూపాయి కూడా ఖర్చు చేయకుండా యూనియన్ పేరు తో పక్క దారి పడుతుందని విజయవాడ జర్నలిస్టుల ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రెస్ క్లబ్ జె.ఏ. సి.మాత్రము విజయవాడలో ఉన్న మీడియా ప్రతినిధులు అంత ఒక్కటే అని,జర్నలిస్ట్ సంఘల కతీతంగా మనమంతా ఒక్కటే అంటున్నారు..ప్రెస్ క్లబ్ విజయవాడలో ఉన్న అందరి జర్నలిస్టుల కు సభ్యత్వాలు ఇవ్వాలనే లక్ష్యంతో అధికారుల దృష్టిలో పెట్టటం తప్ప వేరే ఉద్దేశాలు లేవు అంటున్నారు. జర్నలిస్టులంత అందరూ ఒకే కుటుంబం అని తాము భావిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ కాగితాల ప్రకారం సమస్యను సావదానంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని జర్నలిస్టు జేఏసీ నేతలు కోరుతున్నారు. యూనియన్ పేరును తొలగించి ప్రెస్ క్లబ్ లో అర్హులైన ప్రతి ఒక్కరికి సభ్యత్వం ఇచ్చి అధికారుల సమక్షంలో ఇవ్వాలని జేఏసి నేతలు తెలుపుతున్నారు. మరి దీనిపై ఇప్పటి కైన ఇంకా మా యూనియన్ దే అంటున్న నాయకులు సావదానంగా స్పందిస్తారా... లేక వివాదాన్ని మరింత ముదిరేలా చేసుకుంటారా అనేది వేచిచూడాలి.

## జీవితంలో సరే... అంతిమయాత్రలోనూ..

# తప్పని అగచాట్లు..!

**-చివరి మజిలీకి ఎన్ని కష్టాలయ్యా.**

**-హిందూ ముస్లిం లలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియల కోసం వంకలు వాగులు దాటాల్సిందే.**

**-బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని వినతి.**





ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు నవంబర్ 25:

మనిషి బ్రతికున్నప్పుడు కష్టాలు పడాలి. కనీసం చనిపోయినప్పుడైనా అంత్యక్రియల్లో మనశ్శాంతి దొరుకుతుందనుకుంటే అక్కడ కూడా కష్టాలు తప్పడం లేదు. మనిషి బ్రతుకు ఉన్నంతకాలం సంసార సాగరంలో ఎన్నో ఆటుపోట్లు ఎన్నో రోగాలు ఎన్నో బాధలతో సతమతమవుతూ దైవ నిర్ణయం ప్రకారం మరణిస్తే మరణించిన వ్యక్తి స్మశానానికి చేరాలంటేవాగులు వంకలు దాటాల్సిందే.చనిపోయిన వ్యక్తిని స్మశానానికి తీసుకెళ్లడానికి దాదాపు నాలుగు రెండు నుండి నాలుగు అడుగుల లోతు నీళ్లలో అతి కష్టం మీద శవాన్ని తీసుకెళ్లడానికి బంధువులు నానా అవస్థలు పడవలసిన దుస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళితేనంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం జి లింగాపురం గ్రామంలో హిందూ ముస్లింల స్మశాన వాటికకు వెళ్లాలంటే మద్దిలేరు వాగు గుంపెనవాగులు దాటాల్సిందే. ఒకవేళ వర్షాకాలంలో చనిపోతే దాదాపు 5 నుండి ఆరడుగుల లోతు నీళ్లలో శవాన్ని స్మశాన వాటికకు తీసుకొని పోవడానికి బంధువుల బాధలు వరుణాతీతం. ఎన్నో ఏళ్లుగా ఈ గ్రామంలో స్మశానం కు వెళ్లే దారిలో ఉన్న వంకలపై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడానికి అటు అధికారులు గానీ నాయకులు గానీ సాధించకపోవడంతో ప్రజలు ఎవరికీ చెప్పుకోలేక అంతిమయాత్రకు కూడా చెప్పుకోలేనంత కష్టాలు పడవలసి వస్తుంది. ఇటీవల రెండు రోజుల క్రితం జి లింగాపురం గ్రామంలో వడ్డే వెంకటస్వామి మరణించడంతో అంత్యక్రియలు చేయడానికి మద్దిలేరు వాగు దాటడానికి బంధువులు నానా అవస్థలు పడి అంత్యక్రియలు పూర్తి చేసుకున్నారు. ఇలా ఏదో ఒక సందర్భంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేసుకోవడానికి గ్రామంలో హిందువులు ముస్లింలు చాలా అవస్థలు పడవలసిన దుస్థితి ఏర్పడిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చివరి మజిలీ కోసం నిర్వహించే అంతిమయాత్రలకు సులభంగా వెళ్లడానికి గుంపెన వాగు మద్దిలేటి వాగు పై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు


## నాగర్ కర్నూల్ జనసేన పార్టీ అభ్యర్థి వంగ లక్ష్మణ్ గౌడ్‌కు మద్దతుగా

## పత్తికొండ నియోజకవర్గం జనసేన బాధ్యులు సి.జి రాజశేఖర్....




పత్తికొండ నవంబర్..25

నగర కర్నూల్: తెలంగాణ ఎన్నికల్లో జనసేన బిజెపి పొత్తుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సి జి రాజశేఖర్ మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ నందు పోటీ చేసిన బీసీ బిడ్డ వంగ లక్ష్మణ్ గౌడ్ గారికి కేటాయించిన గాజు గ్లాస్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాల్సిందిగా కోరారు, రాజకీయాల్లో అందరూ స్వార్థం నిండిన సమాజం.. కుయుక్తులు పన్నే నాయకులు.. రంగులు మార్చే రాజకీయం,ఇదీ నేటి వ్యవస్థ. అస్తవ్యస్తమైన రాజకీయాల్లోకి నిస్వార్థమైన మనసుతో కళంకం లేని వ్యక్తిత్వంతో. సమాజానికి మేలు జరగాలనే ఏకైక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి శ్రీ పవన్ కల్యాణ్ సినిమా స్టార్ అయినా అశేష ప్రజాభిమానాన్ని లబ్ధిగా చూడకుండా నా తెలుగు ప్రజలకు మంచి చేయాలనే తలంపుతో జనసేన పార్టీ స్థాపించి అలుపెరుగని పోరాటం చేస్తున్న జననేత శ్రీ పవన్ కల్యాణ్ గారు పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే, యువ కెరటం వంగ లక్ష్మణ్ గౌడ్ గారు, ఈ పోరాటాల గడ్డ తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల సమరంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో జనసేన %--% బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా వంగ లక్ష్మణ్ గౌడ్ గారిని ఎన్నికల బరిలో నిలిచారు.వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి తెలంగాణ శాసనసభకు పంపించాలని. ప్రజల సమస్యలు బలంగా మాట్లాడగల వ్యక్తి శ్రీ వంగ లక్ష్మణ్ గౌడ్ గారు ఇలాంటి వ్యక్తి విజయానికి ప్రతి మెగాభిమాని, జనసైనికులు కలసికట్టుగా పని చేసి జనసేన విజయానికి కృషి చేద్దాం. శ్రీ పవన్ కల్యాణ్ గారి ఆశయాలే మా ఆశయాలుగా ముందుకు కదులుదాం. నవంబర్ 30న జరుగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎం మెషీన్లోని నెంబర్ 7లో ఉన్న గాజు గ్లాసు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి వంగ లక్ష్మణ్ గౌడ్ గారిని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని జన సైనికులు మెగాభిమానులతోపాటు నాగర్ కర్నూల్ నియోకవర్గ ప్రజలను కోరుతున్నాం తెలియజేశారు,



## 2024 ఎన్నికల్లో నంద్యాల అసెంబ్లీ బరిలో

# ఎన్ ఎండి ఫరూక్

**-టిడిపినే నమ్ముకున్న నాయకుడు.**

**-మచ్చలేని మహానాయకుడు. -అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని పోయే అందరివాడు.**

**-అన్ని సామాజిక వర్గాల్లో మంచి పేరున్న నేత. - టిడిపిలో సీనియర్ నాయకులు ఎన్.ఎం.డి.ఫరూక్.**













ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 25: రాజకీయాల్లో అధికారం కోసం పార్టీలు మారే నాయకులను చూస్తున్నాం.రాజకీయనేతలు ఎన్నికల ముందు అధికారంలోకి ఏ పార్టీ వస్తుందో అని విశ్లేషించి ఆ పార్టీలోకి వెళ్ళడం పరిపాటిగా మారిపోయింది.దేశంలో ఏ పార్టీలో చూసినా నాయకులు పార్టీలు మారిన వారిని చూస్తున్నాం.నమ్మకున్న పార్టీ అధికారంలో ఉన్నా,పార్టీ అధికారంలోకి లేకపోయినా పార్టీనే నమ్ముకున్న ఏకైక సీనియర్ నాయకుడు ఎన్.ఎం.డి.ఫరూక్.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీనే నమ్ముకున్నారు.2004 నుంచి నేటివరకు తెలుగుదేశం పార్టీలోవిజయాలు,అపజయాలు జరిగిన విషయం తెలిసిందే.పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా పార్టీ మారకుండా అధిష్టానం చెప్పినట్లు నడుచుకుంటూ వస్తున్నారు. 2009 లో 2017 ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు పోటీలో తప్పుకొని మరొకరికి త్యాగం చేశారు.2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎన్.హెచ్.భాస్కర్ రెడ్డి నీ పోటీలో నిలబెడితే పరాజయం పొందారు. ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి మరణం అనంతరం 2017 ఉపఎన్నికల్లో టిడిపి తరఫున భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించారు.సీనియర్ నాయకుడు,పెద్ద మనసు వుండడంతో అధిష్టానం ఆదేశాలు శిరసావహించి పార్టీ కోసం కృషిచేశారు.స్వర్గీయ నందమూరి తారకరామారావు 1983 లో తెలుగుదేశం పార్టీ నీ స్థాపించడం,కాంగ్రెస్ పాలనలో పడిన కష్టాలనుంచి విముక్తి చేయాలని పలు సంక్షేమ పథకాలు తీసుకొని రావడంతో భారీ విజయం సాధించింది.సినీనటుడు, నందమూరి తారక రామారావు నంద్యాల అసెంబ్లీ టికెట్టు ఎన్.ఎం.డి.ఫరూక్ కు కేటాయించడంతో మొదటి సారి నంద్యాలఎమ్మెల్యే గా గెలుపొందారు.1985,1999 లో మొత్తం మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలుపొందడం తో మంత్రి పదవులతో పాటు,డిప్యూటీ స్పీకర్ ,ఎమ్మెల్సీ గా ఎన్నో పదవులు ఏకైక ముస్లిం నాయకుడు ఎన్ఎండి ఫరూక్.నంద్యాలలో ఆయన హయాంలో ప్రజలుకు ఏ చిన్న ఇబ్బంది కలగకుండా చిన్న చెరువు,పెద్ద చెరువు అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.పట్టణంలో వివిధ ప్రాంతాల్లో 14 వాటర్ ట్యాంకు లు ,సి,సి.రోడ్లు రావడానికి కృషి చేశారు.రాజకీయంగా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.నంద్యాల ప్రజలకు గతంలో శ్రీనివాస నగర్ నుంచి ఆత్మకూరు,మహానంది వైపు వెళ్ళాలంటే ఎంతో ఇబ్బందులు పడేవారు.ప్రజల ఇబ్బందులు గమనించిన ఫరూక్ శ్రీనివాస నగర్ ప్రాంతంలో ఉన్న స్థలాన్ని ప్రభుత్వానికి పెద్ద మనసు చేసుకొని ఇవ్వడంతో శ్రీనివాస నగర్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు ప్రభుత్వం రోడ్డు సౌకర్యం కల్పించడంతో అందరి సమస్యలుతీరి పోవడంతో బాలాజీ కాంప్లెక్స్,ఫరూక్ నగర్ తో పాటు ఎన్నో కాలనీలు వెలిశాయి.నంద్యాల పట్టణం అన్ని వర్గాలకు కేంద్రబిందువు కావడంతో పట్టణ జనాభా పెరిగిపోయింది.ఈ నేపథ్యంలోనే పద్మావతి నగర్ ఏర్పాటు కావడంతో మున్సిపల్ కార్యాలయం వెళ్లడానికి మరలా మాజీమంత్రి ఎన్ఎండి ఫరూక్ తన సొంత స్థలం ఇవ్వడంతో రహదారి మార్గం సుగమం అయింది.ఎన్నో పదవులు వచ్చినా అన్ని సామాజిక వర్గాల ప్రజలతో కలిసిమెలిసి అందరివాడుగా పేరు పొందాడు.2004 ఎన్నికల్లో శిల్పా మోహన్ రెడ్డి ఎన్నికల్లో కి రావడంతో కాంగ్రెస్ పార్టీ తరుపున 2004,2009 ఎన్నికల్లో విజయం సాధించారు.అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ పార్టీ నీ ఏర్పాటు చేయడంతో భూమా నాగిరెడ్డి వైసిపి లో చేరారు.భూమా నాగిరెడ్డి వైసిపి లో చేరడం,కాంగ్రెస్ పార్టీలో వున్న మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.అంతకు ముందు 2009 లో అధిష్టానం ఆదేశాల మేరకు ఎన్.హెచ్.భాస్కర్ రెడ్డి నీ తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం టికెట్ అవకాశం ఇవ్వడంతో ఫరూక్ ఎన్నికల్లో సుడిగాలి పర్యటనలు చేశారు.2014 లో కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన శిల్పా మోహన్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వడంతో రెండవసారి పార్టీ అధిష్టానం మేరకు ఆయన ఎన్నికల్లో శిల్పా మోహన్ రెడ్డికి సహాయ సహకారాలు అందించారు.అనారోగ్యంతో భూమా నాగిరెడ్డి మృతిచెందడంతో ఉపఎన్నికలు అనివార్యమైంది.మూడో సారి సీనియర్ నేత ఫరూక్ కు టికెట్ ఇవ్వకుండా భూమా వీర శేఖర్ రెడ్డి కుమారుడు భూమా బ్రహ్మ నంద రెడ్డి కి తెలుగుదేశం పార్టీ టికెట్టు కేటాయించడంతో ఆయన విజయానికి కీలక పాత్ర పోషించారు.నాలగవ సారి 2019 ఎన్నికలో కూడా సీనియర్ నేత ఫరూక్ కు టికెట్ ఇవ్వకుండా భూమా కు మరోసారి అవకాశం ఇవ్వడంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి 151 సీట్లు గెలిచి ప్రభంజనం సృష్టించింది.రాష్ట్ర విభజన అనంతరం ప్రభుత్వం పాలన,తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ సీఎం చంద్రబాబు పై పెట్టిన కేసులో 52 రోజులు ఆయన జైల్లో వుండడంతో తెలుగుదేశం పార్టీ పై ప్రజల్లో సానుభూతి పెరిగింది.ఈ నేపథ్యంలో నంద్యాల తెలుగుదేశం అసెంబ్లీ స్థానానికి పోటీ పెరిగింది.ఇప్పటికే నంద్యాల తెలుగుదేశం పార్టీలో పార్టీ నే నమ్ముకున్న సీనియర్ నాయకుడు ఎన్.ఎం.డి.ఫరూక్. అయితే నంద్యాల టీడీపీలో సీనియర్ నాయకుడు ఎన్ఎండి ఫారుక్ తో పాటు భూమా బ్రహ్మ నంద రెడ్డి,ఏవి.సుబ్బారెడ్డి,ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి ఉన్నారు.నంద్యాలలో మైనార్టీ వర్గం అధికంగా వుండడంతో అధికార,ప్రతి పక్ష పార్టీలు మైనార్టీలకు సీటు కేటాయించాలని నిర్ణయానికి వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం గా మారింది.ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ కు తెలుగుదేశం పార్టీ టికెట్టు కేటాయించినట్లు కొన్ని ప్రసార సాధనాల్లో కథనాలు వెలువడ్డాయి.మరో వైపు కార్యకర్తల్లో అయోమయం నెలకొంది.కొందరు మేదావులు మాత్రం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మీడియా సమావేశం పెట్టీ అభ్యర్థీ నీ ప్రకటించేవరకు సస్పెన్స్ గా వుందని చెప్పుకొస్తున్నారు. అయితే ఇటీవల నంద్యాల టిడిపి అసెంబ్లీ టికెట్టు తమ నాయకునికే కేటాయించారని మాజీమంత్రి ఎన్ఎండి ఫారుక్ కు చెందిన నాయకులు మరియు కార్యకర్తలు బాణా సంచా కాల్చి సంబరాలు





చేసుకున్నారు.పదవులు ఎన్ని వచ్చినా నేటికీ మచ్చలేని నాయకుడు అంటే ఫరూక్ అని ప్రజలు చెపుతున్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయి అందరివాడుగా ఎనిమిది ఫారుక్ మంచి పేరు తెచ్చుకున్నారు. 2024 ఎన్నికల్లో అధిష్టానం టికెట్టు ఇస్తే నంద్యాల అసెంబ్లీ నుండి పోటీ చేయడానికి తాను రెడీ అంటున్నారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రెడ్డి, ఆర్య వైశ్య,బలిజ సామాజిక వర్గాల్లో అసంతృప్తిని క్యాష్ చేసుకునే పనిలో నేతలు నిమగ్నమయ్యారు. అయితే నంద్యాలలోని నేతలు అందరూ టికెట్టు ఎవరికి ఇచ్చినా సమిష్టిగా కృషి చేస్తే నంద్యాలలో తెలుగుదేశం జెండా ఎగడం ఖాయమని మేదావులు చెబుతున్నారు.మరో వైపు శిల్పా కుటుంబాన్ని ఎదురుకోవాలంటే ఎలాంటి పాచికలు వేస్తారో, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే.

